చలానాపై యాప్‌లో దూషణలు.. కేసు నమోదు

బంజారాహిల్స్,మార్చి 14: తన బైక్‌కు ఎలా చలానా వేస్తారంటూ ట్రాఫిక్ పోలీసు విభాగం నిర్వహిస్తున్న యాప్‌లో అత్యంత తీవ్రమైన పదజాలంతో దూషించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..రామంతాపూర్, సత్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఎర్ర నర్సింహులు పేరుతో ఉన్న పల్సర్ బైక్‌కు ఇటీవల రాంగ్ పార్కింగ్ పేరుతో ట్రాఫిక్ చలానా పడింది. దీంతో రాంగ్ చలానా వేశారంటూ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించే 'రిపోర్ట్ అస్' యాప్‌లో నర్సింహులు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో భాగంగా అత్యంత అసభ్యకరమైన భాషలో బూతులు తిట్టడం తోపాటు, తాను రాంగ్ పార్కింగ్ చేయలేదని మెసేజ్‌లో పేర్కొన్నాడు. కాగా ఈ ఫిర్యాదును పరిశీలించిన ట్రాఫిక్ హోంగార్డు మెహతాబ్ అహ్మద్ చలానా సరైనదే అని తేల్చారు. రాంగ్ పార్కింగ్‌లో బైక్ పార్క్ చేయడమే కాకుండా రిపోర్ట్ ఆస్ యాప్‌ను ఉపయోగించుకుని తప్పుడు ఫిర్యాదు చేయడం, బూతులతో మెసేజీలు పెట్టడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగి విధులను అడ్డుకునేందుకు యత్నిస్తున్న నర్సింహులు మీద చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్‌లోని ట్రాఫిక్ ఈ చలానా విభాగం ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం పోలీసులు నిందితుడిపై ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మద్యం మత్తులో లిఫ్ట్ గుంతలో పడి..

ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

మియాపూర్ మార్చి 14: మద్యం మత్తులో ఇద్దరు లిఫ్ట్ గుంతలో పడి.. ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది . సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సురేందర్(36), కిషన్(20)లు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ ఆఫీజ్‌పేట్, ప్రేమ్ నగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనంలో మేస్త్రి వద్ద పనిచేస్తున్నారు. వీరితోపాటు రామ్ శంకర్ , మహేశ్, భరత్‌లు కూడా పనిచేస్తున్నారు. నిర్మాణంలో ఉన్న భవనం మొదటి అంతస్తులో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గురువారం రాత్రి సమయంలో మద్యం మత్తులో ప్రమాదవశాత్తు మొదటి అంతస్తు నుంచి భవనం లిఫ్ట్ గుంతలో సురేందర్, కిషన్ లు పడిపోయారు. అక్కడే ఉన్న స్నేహితులు వారిని గుంతలోంచి బయటికి తీసి సురేందర్‌ను ఏరియా అస్పత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. గాయాలైన కిషన్ ప్రైయివేటు అస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

సురేందర్, కిషన్‌లు ప్రమాదవశాత్తు కింద పడ్డారా ?స్నేహితులు మద్యం సేవించి గొడవ పడ్డారా ?అనే కోణంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సురేందర్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

తనయుడి అవయవాలు దానం

ముషీరాబాద్, మార్చి 14: బ్రాండెడ్ తో చనిపోయిన తన కుమారుడి అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చింది ఓ మాతృమూర్తి. అవసరం ఉన్నవారికి అవయవాలు దానం చేసి తన కుమారుడిని వారిలో చూసుకోవాలని ఉదారతతో ముందుకు వచ్చింది. అడిక్ మెట్‌కు చెందిన బెల్లం సుధాకర్ (40) కథ బుధవారం రాత్రి ఇంట్లో ప్రమాదవశాత్తు పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే అతడి తల్లి బెల్లం సరోజ నగరంలోని ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించింది. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు బ్రెయిన్ డెడ్ అయిందని చెప్పారు. వారం రోజులుగా శస్త్ర చికిత్సలు చేసినప్పటికీ ఫలితం లేకపోగా శుక్రవారం చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించా డు. కుమారుడు

సుధాకర్ (ఫైల్)

చనిపోవడంతో కన్నీ టి పర్యంతం అయిన తల్లి తన కుమారుడి కళ్లు, కిడ్నీ, లివర్, గుండె తదితర అవయవాలను అవసరం ఉన్న వారికి దానం చేయాలని నిర్ణయించింది. అవయవాలను తీసుకోవడం కోసం అపోలో ఆసుపత్రి యాజమా న్యం అంగీకరించింది. దీంతో అతని అవయవాలు సేకరించిన ఆసుపత్రి యాజమాన్యం మృతదేహాన్ని కుటుం బ సభ్యులకు అప్పగించింది.

పండుగ వేళ అక్రమ మద్యం

పూలు, పండ్ల ముసుగులో విక్రయాలు

సీజ్ చేసిన పోలీసులు

ముగ్గురు మహిళలపై కేసు నమోదు

ఖైరతాబాద్, మార్చి 14: పోలీసుల నిషేధాజ్ఞలు అమలవుతున్న సమయంలో ఓ ముఠా దొంగచాటుగా మద్యాన్ని విక్రయించింది. పూలు, పండ్ల వ్యాపారం మాటున పండుగ వేళ మందును సరఫరా చేస్తూ పోలీసులకు చిక్కింది. ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకున్నది. సీఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... హోలీ పండుగ నేపథ్యంలో పోలీసు శాఖ శుక్రవారం ఉదయం 6 నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు మద్యం షాపులను మూసివేస్తూ నిషేధాజ్ఞలు విధించింది. ఈ క్రమంలో ఖైరతాబాద్లోని రైల్వే గేటు సమీపంలో మార్కెట్ రోడ్డులో ముగ్గురు మహిళలు పూలు, పండ్ల విక్రయాల ముసుగులో అవసరమైన వారికి బీర్లు, విస్కీ బాటిళ్లు చాటు మాటున అధిక ధరలకు విక్రయిస్తున్నారు. పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేయగా, ఓ గదిలో పెద్ద ఎత్తున నిల్వలను గుర్తించారు. సుమారు 27.17 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని విక్రయదారులైన సి. చిన్ని, ఎ. చాందిని, జీజీ బాయిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విదేశీ యువతుల రవాణాపై నిఘా..!

- బర్మా, బంగ్లాదేశ్‌ల నుంచి తీసుకువచ్చి వ్యభిచారం
- రంగంలోకి ఎన్ఐఏ.. విచారణ వేగవంతం
- నగరంలోని రోహింగ్యాల పాత్రపై ఆరా..
- వివరాలు సేకరించే పనిలో ఎస్‌బీ పోలీసులు

సిటీబ్యూరో, మార్చి 14(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరంలో ఇటీవల వెలుగుచూసిన బర్మా, బంగ్లాదేశ్ యువతుల అక్రమ రవాణాపై ఎన్ ఐఏ విచారణ వేగవంతం చేసింది. చాదర్‌ఘాట్, ఖైరతాబాద్‌లలో పోలీసుల దాడుల్లో 18మంది విదేశీ యువతులను రెస్క్యూ చేశారు. ఉద్యోగాలు కల్పిస్తామంటూ భారత్‌లోకి బంగ్లా యువతులను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఆ తర్వాత బలవంతంగా వ్యభిచారంలోకి దింపుతున్నారు. చాదర్‌ఘాట్, ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగిన అరెస్ట్‌ల తర్వాత కొందరు ఏజెంట్లను పోలీసులు విచారించారు. ఆ సందర్భంలో దేశభద్రతకు సంబంధించిన విషయాలు వెలుగుచూడడంతో కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. నగరంలో మూడుకేసులు నమోదవగా వాటిలో సూత్రధారులను ఎన్ఐఏ విచారించింది. ప్రధానంగా బ్యూటీషియన్, టైలరింగ్ .. ఇలా వివిధ వృత్తుల నెపంతో ఉద్యోగాలు కల్పిస్తామంటూ కొందరు ఏజెంట్లు బంగ్లా, బర్మా యువతులను హైదరాబాద్‌కు రప్పించి.. వారితో బలవంతంగా వ్యభిచారం చేయిస్తున్నట్లు ఎన్ఐఏ విచారణలో తేలింది. ఈ మార్గంలో వచ్చిన డబ్బులు బంగ్లాదేశ్‌కు తరలిస్తున్నట్లుగా గుర్తించింది. ఇది మనీలాండరింగ్ కావడంతో ఈడీని కూడా ఈ కేసులో భాగస్వామ్యం చేశారు. అయితే హైదరాబాద్‌లో ఓలా, ఊబర్ డ్రైవర్లుగా బంగ్లా యువకులు పనిచేస్తూ అమ్మాయిలను చేరవేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వలసదారులు నకిలీపేర్లు పెట్టుకుని నగరంలో సెక్స్ వర్కర్లుగా పనిచేస్తున్నట్లు గ్రహించిన ఎన్ఐఏ బంగ్లా, బర్మా నుంచి భారత్‌లోకి వీరెలా వచ్చారన్న అంశంపై ఆరా తీస్తోంది. వీరికి హైదరాబాద్ నగరంలోని రోహింగ్యాలు సహకరించినట్లుగా ప్రాథమికంగా తేలడంతో వారి డేటా సేకరించే పనిలో పడింది.

నగర పోలీసుల స్పెషల్ డ్రైవ్..

పదిహేనేళ్ల క్రితం దేశంలోని ఇతర నగరాలతో పాటు హైదరాబాద్‌కు వచ్చి ప్రస్తుతం ఇక్కడే ఉంటున్న రోహింగ్యాలు ఎంత మంది ఉన్నారు.. వారెక్కడెక్కడ ఉన్నారనే విషయాలపై ఎన్ఐఏ హైదరాబాద్ పోలీసుల ద్వారా వివరాలు సేకరించే పనిలో పడింది. మొత్తం నగరంలో 6వేల మంది రోహింగ్యాలు ఉండగా.. వారిలో 1000 మంది హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్నారు. వీరంతా ఓల్డ్‌సిటీలోని చాంద్రాయణగుట్ట, బహదూర్‌పుర పోలీస్‌స్టేషన్ల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉంటున్నారు. బంగ్లాదేశ్, బర్మా నుంచి యువతులను తీసుకొచ్చి వారికి ఉద్యోగ ఆశలు కల్పించి బలవంతంగా వ్యభిచార కూపాల్లోకి దించడంలో రోహింగ్యాలు ఆ ఏజెంట్లకు ఎలా సహకరించారు అనే కోణంలో ఎన్ ఐఏ విచారణ జరుగుతోంది. ముఖ్యంగా వీరికి సంబంధించిన డేటా సేకరించడంలో స్థానిక పోలీసుల సహకారంతో ముందుకువెళ్తున్నట్లుగా సమాచారం. బంగ్లాదేశ్ నుంచి యువతులను వెస్ట్ బెంగాల్‌లోని అక్రమ మార్గాల ద్వారా దేశంలోకి తీసుకొస్తున్నారని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. రోహింగ్యాలకు సంబంధించిన తాజా సమాచారం వెంటనే తమకు అందించాలని నగర పోలీసులను ఎన్ఐఏ కోరడంతో ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డేటా సేకరించే పనిలో ఉన్నారు. మరోవైపు నగరంలోకి అక్రమంగా చొరబడుతున్న రోహింగ్యాలకు సహకరిస్తున్న ఏజెంట్లపైనా ఎస్‌బీ, ఎన్ఐఏ ప్రత్యేక నిఘా పెట్టింది. నగరంలో నివసిస్తున్న రోహింగ్యాల్లో కొందరు అనుమతి పొందినవారు ఉన్నారని, వీరికి ఐక్యరాజ్యసమితి ఇచ్చిన గుర్తింపు కార్డులు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. అయితే వీరు కాకుండా అక్రమంగా ఎంత మంది హైదరాబాద్‌లో ఉంటున్నారు... వారి వద్ద ఉన్న గుర్తింపు కార్డులేంటి అనే దిశగా పోలీసులు ఆరా తీస్తున్నారు. మానవ అక్రమ రవాణాకు సంబంధించి వీరి పాత్రపై ఎన్ఐఏ విచారణలో కీలకమైన ఆధారాలు లభించడంతో ప్రస్తుతం రోహింగ్యాలపైనే పోలీసులు దృష్టి సారించారు.

ఆలయ అకౌంటెంట్ పై యాసిడ్ దాడి

సైదాబాద్, మార్చి 14: సైదాబాద్ పెళ్లి తోటలోని శ్రీ భూలక్ష్మి అమ్మవారి ఆలయ అకౌంటెంట్ నర్సింగరావుపై గుర్తు తెలియని వ్యక్తి యాసిడ్‌తో దాడి చేశాడు. ఈ సంఘటన సైదాబాద్ డివిజన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం...సైదాబాద్ లక్ష్మీ నగర్ కాలనీకి చెందిన నర్సింగ్ రావు కొంత కాలంగా భూలక్ష్మి ఆలయంలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి ఆలయంలో నర్సింగ్‌రావు విధులు నిర్వహిస్తున్నాడు. గుర్తు తెలియని వ్యక్తి వచ్చి తనకు అర్చనలు, హోమాలు చేయాలని అందుకు అవసరమైన చందాలు ఇస్తానని చెప్పగా ఆయన రసీదు బుక్ తీసుకొచ్చి రాస్తుండగా, గుర్తు తెలియని వ్యక్తి ఒక్కసారిగా తన వద్ద ఉన్న యాసిడ్ బాటిల్‌తో ఆయనపై దాడికి పాల్పడ్డాడు. అనంతరం అక్కడి నుంచి బైక్‌పై పారిపోయారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. దీంతో భక్తులు, స్థానికులు, హిందూ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేసి నిరసన తెలిపారు. నర్సింగ్‌రావుపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు హిందూ సంఘాల ప్రతినిధులు, స్థానికులు తరలిరావడంతో పోలీసులు ఆలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గాయపడ్డ నర్సింగ్‌రావు నుచికిత్స నిమిత్తం మలక్‌పేట యశోద దవాఖానకు తరలించారు. ఘటన స్థలాన్ని సైదాబాద్ ఏసీపీ వెంకన్న నాయక్, ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ సందర్శించి ఆలయంలోని సీసీ కెమెరాలను పరిశీలించి, నిందితుడి వివరాలను సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

మల్కాజిగిరి, మార్చి 14: పక్షవాతంతో చికిత్స పొందుతున్న వ్యక్తి అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఐఎన్ నగర్‌కు చెందిన బాల కృష్ణ (38) పక్షవాతంలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆయన కోసం కటుంబ సభ్యులు అంతటా వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో భార్య మాలతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జాతకాల పేరుతో బురిడీ..!

- ఆన్‌లైన్ వేదికగా బురిడీ బాబాల ప్రకటనలు..
- సంప్రదించి లక్షలు పోగొట్టుకుంటున్న బాధితులు
- రోజుకో పంథాలో సైబర్‌నేరగాళ్ల మోసాలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

సిటీబ్యూరో, మార్చి 14 (నమస్తే తెలంగాణ): జాతకాల పేరుతో ఆన్‌లైన్‌లో బురిడీ బాబాలు అమాయకులను బోల్తా కొట్టిస్తున్నారు. లోకల్ టీవీ చానల్స్‌లో ప్రకటనలు ఇచ్చే ఈ బాబాలు.. ఇప్పుడు సోషల్‌మీడియాలో ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లను వేదిక చేసుకుంటున్నారు. ప్రేమ, పెండ్లిళ్లు, ఉద్యోగాలు, ఆరోగ్యం, సంపద.. ఇలా మీకు ఏవి అనుకూలించకున్నా ఫలాన బాబాను సంప్రదించండంటూ ప్రకటనలు ఇస్తూ అమాయకులను ఆకర్షిస్తుంటారు. బాబాలను ఆశ్రయించి మోసపోయిన కొందరు పోలీసులను ఆశ్రయిస్తుండగా .. మరికొందరు విషయం బయటకు తెలిస్తే విలువ పోతుందని ఆలాగే ఉంటున్నారు. అలాగే.. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ట్రేడింగ్ అంటూ భారీ మోసాలకు పాల్పడుతున్న సైబర్‌నేరగాళ్లు, రోజుకు ఒక కొత్త పంథాలో మోసం చేసేందుకు ఇంటర్‌నెట్‌ను వేదికగా వాడుకుంటున్నారు. ఈజీగా డబ్బు సంపాదించాలని కొందరు సైబర్‌నేరగాళ్లు వేసే వలలో చిక్కుకుంటుంటే.. మరికొందరు ఇలాంటి బురిడీ బాబాలను సంప్రదిస్తూ నిండా మునిగిపోతున్నారు. గతంలో ఢిల్లీకి చెందిన నకిలీ బాబాలు లోకల్ టీవీల్లో యాడ్స్ ఇస్తూ అమాయకులను ఆకర్షించేవారు. ఈ బాబాలు కేవలం ఫోన్లలోనే టచ్‌లో ఉంటూ మీ కోసం మేం పూజలు చేస్తాం, డబ్బులు పంపించండని చెబుతూ ఉండేవారు. ఇలాంటి వారిచేతిలో చాలామంది మోసపోవడంతో పోలీసులు పలువురు బురిడీ బాబాలను అరెస్ట్ చేశారు. కొన్నాళ్లు స్తబ్ధుగా ఉన్న ఈ మోసాలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఒక పక్క టీవీల్లో ప్రకటనలు ఇస్తూనే, మరో పక్క సోషల్‌మీడియాను కూడా వాడుకుంటున్నారు. సోషల్‌మీడియాలో వచ్చే ప్రకటనలతో అందినకాడికి దోచేస్తున్నారు. వేలల్లో మోసపోతున్న వారు చాలామంది ఉంటున్నారు. సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్‌లో వచ్చే నకిలీ బాబాల ప్రకటనలతో ఎక్కువగా యువతనే మోసపోతున్నట్లు తెలుస్తోంది. మొదట రూ. 5 వేలు, రూ. 10 వేలతో ప్రారంభించి, ఉచ్చులోకి దింపుతున్నారు. పూజలు మధ్యలో ఉన్నాయని, డబ్బు చెల్లించకపోతే అవి ఆగిపోతాయని, అలా చేయడంతో మీకు అరిష్టం అని భయపెడుతా రు. దీంతో నిజమని నమ్మి లక్షలు పోగొట్టుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. ఇందు లో మోసపోయిన కొందరు పోలీసులను సంప్రదిస్తున్నారు. ఇటీవల రాచకొండ పరిధిలో ఒక విద్యార్థినికి ఇన్‌స్టాగ్రామ్‌లో మౌలాన అహ్మద్ అలీ పేరుతో జాతకానికి సంబంధించిన ప్రకటన కనబడింది. ఆ ప్రకటన చూసిన ఆమె ఆ బాబాను సంప్రదించింది. నీ జాతకం బాగానే ఉంది.. అయితే కొన్ని అరిష్టాలు వచ్చిపడే ప్రమాదం ఉందని, మీ జాతకం బాగు చేయాలంటే రూ. 2 వేలు చెల్లించాలంటూ గూగుల్ పే నంబర్ ఇచ్చాడు. రూ. 2 వేలు చెల్లించిన తరువాత రూ. 5 వేలు, ఆ తరువాత రూ. 10 వేలు.. ఆ తర్వతా డబ్బులు అడుగుతూ రూ. 2 లక్షలు కాజేశాడు. ఇంకా డబ్బు అడుగుతుండడంతో మోసం అని గుర్తించిన ఆ యువతి రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఇలాంటి ఘటనలపై ట్రై పోలీస్ కమిషనరేట్లలో పలు కేసులు నమోదయ్యాయి. ఆన్‌లైన్‌లో వచ్చే ప్రకటనలతో మోసపోవద్దంటూ పోలీసులు సూచిస్తున్నారు.

మహారాష్ట్ర కేంద్రంగా గంజాయి విక్రయాలు

ఆరుగురు అరెస్ట్..

93 కేజీలు స్వాధీనం

సిటీబ్యూరో, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : మహారాష్ట్ర కేంద్రంగా నగరంలో గంజాయి విక్రయాలు జరుపుతున్న ఆరుగురు సభ్యులు గల ముఠాను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.4లక్షల విలువ చేసే రూ.6.47 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ ప్రదీప్‌రావు కథనం ప్రకారం...నగరానికి చెందిన విన్ని, భిక్షు, చంటి, క్రాంతి, నిఖిల్, సాయికిరణ్‌లు కొంత కాలంగా మహారాష్ట్ర నుంచి తక్కువ ధరకు గంజాయిని తీసుకువచ్చి నగరంలోని శేరిలింగంపల్లి, చందానగర్ శివారు ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. ఈ

మేరకు సమాచారం అందుకున్న ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు శుక్రవారం చందానగర్ ప్రాంతంలో దాడులు జరిపారు. ఈ దాడుల్లో మహారాష్ట్ర నుంచి రైల్లో తీసుకువచ్చిన గంజాయిని పంచుకుంటున్న ఆరుగురు నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.4లక్షలు విలువ చేసే 93గంజాయి ప్యాకెట్లతో పాటు ఐదు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు చేధించిన వారిలో ఎస్‌టీఎఫ్ సీఐ భిక్షా రెడ్డి, ఎస్సై బాలరాజు, కానిస్టేబుల్ సంతోశ్, యాదగిరి, హనీఫ్, లక్ష్మణ్, సాయికిరణ్, శంకరులు ఉన్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

వైన్స్‌లో చోరీ.. అడ్డుకోబోయిన వాచ్‌మన్ హత్య

నిందితుడు అరెస్ట్

బండ్లగూడ, మార్చి 14 : వైన్స్ షాపులో చోరీకి వచ్చిన దొంగ.. పట్టుకోబోయిన వాచ్‌మన్‌ను హత్య చేశాడు. ఈ సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. శుక్రవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. షాబాద్‌కు చెందిన భిక్షపతి స్థానిక దుర్గా వైన్స్‌లో రాత్రి వేళలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. కాగా.. పుడుగుర్తి సీతారాంపూర్ గ్రామానికి చెందిన తుమ్మల పల్లి నరేందర్ ఈనెల 12న రాత్రి దుర్గా వైన్స్ లో దొంగతనానికి వచ్చాడు. గోడను కూల్చి లోనికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాడు. చప్పుడుకు నిద్రలేచిన వాచ్‌మన్ దొంగ దొంగ అంటూ అరిచాడు. దీంతో నరేందర్ అతని తలపై గట్టిగా మోదగా.. తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నరేందర్ వైన్స్‌లోకి చొర

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ చింతమనేని శ్రీనివాస్

బడి రూ.40 వేల నగదు, మందు సీసాలను తీసుకొని పారిపోయాడు. వైన్స్ యజమాని ఉదయం వచ్చి చూసేసరికి భిక్షపతి మృతి చెంది ఉండడం గమనించి,, వైన్స్ లోకి వెళ్లి పరిశీలించగా దొంగతనం జరిగినట్టు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. క్లూస్ టీం సహకారంతో పోలీసులు ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు 24 గంటల్లోనే నిందితుడు నరేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరం ఒప్పుకున్నాడు. అతని నుంచి రూ.29 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై ఇప్పటికే బహదూర్‌పురా, అత్తాపూర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయి ఉన్నట్లు తెలిపారు. ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి, ఏ ఏసీపీలు శశాంక్ రెడ్డి, కృష్ణ, సీఐ ప్రశాంత్కులను ఈ సందర్భంగా డీసీపీ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఘట్ కేసర్, మార్చి 14: రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి, ఘట్‌కేసర్ ఎన్ఎఫ్‌సీ నగర్ సమీపంలోని బ్రిడ్జిపై గుర్తు తెలియని వ్యక్తి నడుచుకుంటూ వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ నంబర్ : 8712662705కు సంప్రదించాలని పోలీసులు కోరారు.

పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలో వ్యక్తి ..

కుత్బుల్లాపూర్, మార్చి14: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం ... ఒడిశాకు చెందిన ప్రకాశ్ సాహు (25) నగరానికి వలస వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. శుక్రవారం ఎక్సెల్ వాహనంపై కొంపల్లిలోని బైసాకి దాబా ముందు నుంచి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం వెనకాల నుండి అతివేగంతో దూసుకొచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రకాశ్‌సాహు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమపేరుతో వంచించాడు..

ప్రియురాలు ఫిర్యాదు.. కేసు నమోదు

వెంగళరావునగర్, మార్చి 14: రెండేళ్లుగా ప్రేమించుకున్నారు.. చెట్టాపట్టాలేసుకుని తిరిగారు.. ఇటీవల ప్రియురాలిని పక్కనబెట్టిన ప్రియుడు మరొకరితో తిరుగుతున్నాడు. దీంతో ప్రేమికురాలు పోలీసులను ఆశ్రయించింది. ఎస్ ఆర్ నగర్ పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్‌కు చెందిన యువతి అమీర్ పేట లోని లేడీస్ హాస్టల్లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది. 2022 లో అమీర్‌పేట్ కుమ్మరబస్తీలో నివాసముండే దిలీప్ దాసరి (26) తెలిసిన స్నేహితుడి ద్వారా పరిచయమయ్యాడు. తొలుత స్నేహితులుగా ఉండామని చెప్పిన అతను.. మెల్లిగా ప్రేమ పేరుతో యువతిని ముగ్గులోకి దింపి.. పలుమార్లు రూంకు తీసుకెళ్లాడు రెండేళ్లపాటు ఇద్దరూ కలిసిమెలిసి తిరిగారు. ఇటీవల యువతికి బై బై చెప్పి ..మరో యువతిని ప్రేమ పేరుతో నమ్మించి ఆమెతో తిరగసాగాడు. మోసపోయానని గుర్తించిన యువతి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

డూప్లికేట్ ఆభరణం పెట్టి .. ఒరిజినల్ కొట్టేశాడు..

ఖైరతాబాద్, మార్చి 14: కస్టమర్ లా ఓ నగల షోరూంకు వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి తన వెంట తెచ్చుకున్న డూప్లికేట్ ఆభరణాన్ని పెట్టి ఒరిజినల్ బంగారు పెండెంట్ ను కొట్టేశాడు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పంజాగుట్టలోని లలితా జ్యువెలరీస్ లో నెలవారీ ఆడిటింగ్ జరిగింది. అందులో ఓ బంగారు ఆభరణం కనిపించలేదు. దీంతో సీసీ పుటేజీలను పరిశీలించగా, గత నెల 10న గుర్తుతెలియని వ్యక్తి వినియోగదారుడిగా వచ్చి బంగారు ఆభరణాలను ఎంపిక చేస్తున్నట్లు నటించాడు. సేల్స్‌మన్ నగలు చూపించడంలో నిమగ్నం కావడంతో అదును చూసి తన వెంట తెచ్చుకున్న నకిలీ పెండెంట్‌ను పెట్టి సుమారు 20 గ్రాముల బంగారు పెండెంట్‌ను అపహరించి జారుకున్నాడు. షోరూమ్ మేనేజర్ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

అమీర్‌పేట్‌లో చోరీ

వెంగళరావునగర్, మార్చి 14:ఎస్. ఆర్. నగర్ పోలీస్టేషన్ పరిధి గురుద్వారా సమీపంలోని సిక్వాడిలోని ఓ ఇంట్లో రెండు రోజుల క్రితం చోరీ జరిగింది. మంచంపై పెట్టిన 10 తులాల బంగారు ఆభరణాలు , రూ.5, 500 నగదు ఉన్న బ్యాగును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేట్‌లోని శిష్ మహల్ థియేటర్ వెనుక వీధి సిక్వాడిలో ఉండే బల్బీర్ కౌర్(65) 25 ఏండ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నారు. మూడు రోజుల క్రితం సాయంత్రం పనులు ముగించుకుని తలపులకు గడియపెట్టి కింది ఫ్లోర్‌కు వె